ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి

పశ్చిమ గోదావరి

జిల్లా వార్తలు

బుధవారం 7 ఆగస్టు 2024

భీమవరం డీఎస్పీగా జయసూర్య

భీమవరం క్రైం,ఆగస్టు 6 : ప్రజలకు పోలీసులకు మధ్య ఫ్రెండ్లీ వాతావరణాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేయాలని భీమవరం డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జయసూర్య సీఐలకు సూచించారు. మంగళవారం పట్టణ సీఐలు నాగరాజు, కాళీచరణ్‌లు డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు.

సాహసం చేయాల్సిందే !

దంచికొట్టింది..!

తాడేపల్లిగూడెం రూరల్, ఆగస్టు 6: జిల్లాలో వర్షం దంచికొట్టింది.. మంగళవారం తెల్లవారుజామున ఏకధాటిగా సుమారు రెండు గంటలపాటు వర్షం కురిసింది. నైరుతి రుతుపవనాల కారణంగానే జిల్లాలో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలతో పంటలు ముంపునకు గురవుతుండగా సార్వా సాగు జోరుగా సాగుతోంది. ఇటీవల భారీగా కురిసిన వర్షాల వల్ల ముంపునకు గురైన పంట పొలాల్లో నీరు ఇంకా తీయక పోవడంతో ఆ ప్రాంతాలలో వరి నారుమళ్ళు, నాట్లు దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ వరినాట్లు వేయాల్సిన పరిస్థితి కనిపించిందని పలువురు రైతులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లాలో 11.5 మిల్లీమీటర్ల సరాసరి వర్షపాతం నమోదవగా అత్యధికంగా తాడేపల్లిగూడెంలో 49.2 మి.మీ నమోదైంది. పెనుగొండలో 32.4 మి.మీ, పెంటపాడులో 30.2, ఇరగవరంలో 25 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రెండు రోజులుగా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలు వర్షంతో ఉపశమనం పొందారు..

ఈ రోడ్డులో ప్రయాణం చేయాలంటే సాహసం చేయాల్సిందే.. గోతులు తప్ప రోడ్డు కనిపించని ఈ మార్గంలో వెళ్లాలంటే పట్టపగలే చుక్కలు కనిపిస్తాయి. బైక్‌పై వెళ్లేవారు ఫీట్‌లు చేయాల్సిందే.. తణుకు రైల్వేస్టేషన్‌కు వెళ్లే ఈ రోడ్డు గోతులు పడి అధ్వానంగా తయారైంది. వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు. మరమ్మతులైనా చేయాలని కోరుతున్నారు.

- తణుకు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నారు. కానీ మార్కెట్‌లో మాత్రం ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. ఒకవైపు గోదావరిలో వరద ప్రవాహం, మరోవైపు ర్యాంప్‌లకు అవకాశం లేకపోవడంతో ఇసుకకు డిమాండ్ ఏర్పడింది. దీంతో ఉచిత ఇసుక భారమైంది. దీనిపై ప్రభుత్వ స్థాయిలోనూ తర్జనభర్జనలు పడుతున్నారు.

ఉచిత ఇసుకకు రవాణా భారం

మూడు రోజుల పాటు వాహనాలు నిలుపుదల

లోడింగ్‌లో జాప్యం..రూ. 6 వేలు అధికం

మార్కెట్‌లో లారీ రూ. 19 వేలకు విక్రయం

రీచ్‌లు తెరుచుకుంటే తగ్గుముఖం

ర్యాంప్‌లు అందుబాటులోకి వస్తేనే ఉచిత ఇసుకతో ఊరట

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

మార్కెట్‌లో ప్రస్తుతం లారీ ఇసుక రూ. 18 వేల నుంచి రూ.19 వేలకు విక్రయిస్తున్నారు. వైసీపీ హయాంలో రూ. 15 వేలకు ఇసుక లభ్యమయ్యేది. ప్రైవేటు సంస్థలు వేసవిలో ఇబ్బడి ముబ్బడిగా ఇసుక నిల్వ చేసేవి. మరోవైపు నిర్మాణ రంగం అంతగా లేదు. జిల్లాలో అపార్ట్‌మెంట్‌ల నిర్మాణాలు నిలిచి పోయాయి. సొంతిళ్లు నిర్మించుకోవడానికి ఎవరూ సాహసం చేయలేదు. అక్కడక్కడా కొందరు బిల్డర్‌లు మాత్రమే నిర్మాణాలకు సాహసం చేశారు. దాంతో ఇసుకకు డిమాండ్ అంతగా ఉండేదికాదు. దానికితోడు ప్రైవేటు ఏజన్సీ ర్యాంప్‌ల్లో ఇబ్బడి ముబ్బడిగా ఇసుక తవ్వకాలు నిర్వహించేది. ఫలితంగా సాధారణ రోజుల్లో రూ.14 వేలకు ఇసుకు దొరికేది. వర్షాకాలం అయితే రూ. 15 వేలకు విక్రయించేవారు. వైసీపీ హయాంలో ప్రభుత్వమే విక్రయించి నప్పుడు అయితే లారీ ఇసుక రూ .25 వేల వరకు అమ్ముడు పోయింది. ప్రయివేటు ఏజన్సీలకు ఇచ్చిన తర్వాత తగ్గుముఖం పట్టింది. అదికూడా అక్రమ రవాణా సాగింది. తీర ప్రాంతంలో వైసీపీ నేతలు అడ్డంగా దోచుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత ఇసుక విధానాన్ని ప్రకటించారు. గతంలో ప్రయివేటు ఏజన్సీలు నిల్వ ఉంచిన స్టాక్ పాయింట్‌లలో మాత్రమే ఇసుక లభ్యమవుతోంది. గోదావరి వరదతో రీచ్‌లు మూతపడ్డాయి. ర్యాంప్‌లు అందుబాటులోకి రావాలంటే నవంబరు వరకు వేచి ఉండాలి. అప్పుడే ఇసుక కొరత తీరనుంది. ప్రస్తుతం స్టాక్ పాయింట్‌లలోనే ఇసుక లభ్యమవుతోంది. అదికూడా జిల్లాలో ఎక్కడా స్టాక్ పాయింట్‌లు లేవు. సిద్ధాంతం వద్ద కొండలు మాదిరిగా ఉన్న ఇసుకన వైసీపీ హయాంలోనే అక్రమంగా విక్రయాలు నిర్వహించేశారు. ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెండ్యాల స్టాక్ పాయింట్‌లోనే ఇసుక లభ్యమవుతోంది.

మూడు రోజులకు.. ఒక లారీ

పెండ్యాల స్టాక్ పాయింట్ వద్ద ఇసుక లభ్యత కావాలంటే మూడు రోజులు వేచి ఉండాల్సి వస్తోంది. దానికోసం లారీ యజమానులు ఒక్కో రోజుకు రూ. 2 వేలు అదనంగా రవాణా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. స్టాక్ పాయింట్ వద్ద లారీ ఇసుక రూ. 4200లకు లోడింగ్ జరుగుతోంది. రవాణా ఛార్జీలు మరో రూ. 6000 వరకు ఉంటాయి. మూడు రోజుల జాప్యానికి మరో రూ.6 వేలు లారీ యజమానులు వసూలు చేస్తున్నారు. దానినే మార్కెట్‌కు తీసుకువచ్చి రూ. 18 వేల నుంచి రూ. 19 వేల మధ్యలో అమ్మకాలు సాగిస్తున్నారు. అదే ర్యాంప్‌లు, రీచ్‌లు తెరచుకుంటే లారీ వెళ్లిన వెంటనే లోడింగ్ జరుగుతుంది. ఇసుక మార్కెట్‌కు వస్తుంది. ప్రభుత్వం ఆశించినట్టుగా రూ. 10 వేలకే ఇసుక దొరికే అవకాశం ఉంటుంది.

త్వరలో అందుబాటులోకి రీచ్‌లు

తూర్పుగోదావరి జిల్లాలో త్వరలోనే ఔరంగాబాద్, వాడపల్లి రీచ్‌లు అందుబాటులోకి రానున్నాయి. అదే జరిగితే ఇసుకకు కొంత డిమాండ్ తగ్గుతుంది. ప్రస్తుతం తీపర్రు స్టాక్ పాయింట్ వద్ద ఇసుక ఉన్నప్పటికీ నిర్మాణానికి అనువుగా ఉండడం లేదు. దాంతో లారీ యజమానులు అక్కడ ఇసుకపై ఆసక్తి చూపడం లేదు. పశ్చిమగోదావరి జిల్లాలో రీచ్‌లు కూడా ప్రారంభం కాలేదు. ర్యాంప్‌లు తెరచుకునేటప్పటికీ మరో మూడు నెలలు ఆగాల్సిందే. అప్పటిదాకా రీచ్‌లే ఆధారం. గడచిన వేసవిలో ఇసుక తవ్వకాలు లేక పోవడంతో ప్రస్తుతం ఆశించిన స్థాయిలో స్టాక్ పాయింట్‌ల వద్ద ఇసుక లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్మాణ రంగంపై ఆశలు పెరిగాయి. దాంతో ఇసుక కొనుగోలుకు అంతా సిద్ధమవుతున్నారు. ఉచిత ఇసుక విధానం అమలులో ఉన్నప్పటికీ ధరలు మాత్రం అధికంగా ఉంటున్నాయి. అభివృద్ధి పనులు అంతగా సాగడం లేదు. పట్టణాలు, పంచాయతీలో పనులు నిలిపివేశారు.ధరలు తగ్గుతాయని కాంట్రాక్టర్‌లు ఎదురుచూస్తున్నారు. రీచ్‌లు అందుబాటులోకి వస్తే ఇసుక ధరలు తగ్గే అవకాశం ఉంది. కాంట్రాక్టర్‌లు పనులు నిర్వహించేందుకు ఆసక్తి చూపుతారు.

గతంలో మెరుగు

గతంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ఉచిత ఇసుక విధానం అమలు చేశారు. దాంతో లారీ ఇసుక రూ. 9 వేల నుంచి రూ. 10 వేలకు దొరికేది. ఇప్పుడు కూడా అదే విధానం అమలు చేస్తున్నారు. కానీ ర్యాంప్‌లు లేవు. రీచ్‌లు పనిచేయడం లేదు. స్టాక్ పాయింట్‌ల వద్ద లారీలు క్యూ కడుతున్నాయి. మళ్లీ పాత రోజులు మాదిరిగా ఇసుక లభ్యం కావాలంటే అన్ని రీచ్‌లు, ర్యాంప్‌లు తెరచుకోవాలి. ఇసుక తవ్వకాన్ని కూడా కాంట్రాక్ట్ ఏజెన్సీలకు అప్పగిస్తే త్వరితగతిన లోడింగ్ జరుగుతుంది. లారీ యజమానులు కొనుగోలు చేసి మార్కెట్‌లో విక్రయిస్తారు. అయితే సచివాలయాలు, మీ సేవ కేంద్రాల్లో బుక్ చేసుకుంటే ఇసుక సరఫరా చేసే విధానం కూడా ఉండేది. నిర్మాణ దారులే ఇసుకను బుక్ చేసుకుని కొనుగోలు చేసుకునేవారు. ఎలా అయినా సరే ఇసుక తవ్వకాలు పెరిగి నప్పుడే కొరత నివారణ సాధ్యపడుతుంది. లారీలు వెళ్లిన వెంటనే లోడింగ్ జరుగుతుంది. నిర్మాణదారులు కూడా పరిమితికి మించి ఇసుక కొనుగోలు చేసే అవకాశం ఉండదు. గతంలో నిబంధనలు కఠిన తరంగా ఉన్నప్పుడు ఇసుక నిల్వ చేసుకునేవారు. దాంతో డిమాండ్ ఏర్పడేది. అలా కాకుండా ఇసుక తవ్వకాలు పెరిగితే సరఫరా సవ్యంగా ఉంటుంది. ఎప్పుడైనా ఇసుక లభ్యత ఉంటే ఇసుక నిల్వలకు ఆస్కారం ఉండదు. ప్రభుత్వం ఆశించినట్టుగా ధరలు తగ్గుతాయి.

పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కండి

కలెక్టర్ నాగరాణి



భీమవరం టౌన్, ఆగస్టు 6 : మనదేశంలో ప్రపంచ పర్యాటకులను ఆకర్శించే విధంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రజల అభిప్రాయాలను తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వెబ్‌సైట్‌లో ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా దేఖో అప్నా దేశ్ - పీపుల్స్ ఛాయిస్-2024 అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఆధ్యాత్మికం, సంస్కృతీ వారసత్వం, ప్రకృతి-వన్య ప్రాణులు, సాహస కార్యకలాపాలు, తదితర కేటగిరీలలో అత్యుత్తమ పర్యాటక ఆకర్షణలపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించడం ద్వారా ప్రపంచస్థాయి పర్యాటకం అభివృద్ధి చేయడం దీని లక్ష్యం అన్నారు. దీనిలో బాగంగా mygov ప్లాట్‌ఫామ్‌లో ప్రత్యేక వెబ్‌పేజీ అభివృద్ధి చేశారని, ప్రజలు వివిధ కేటగిరీలలో తమకు ఇష్టమైన పర్యాటక ప్రదేశాలను సూచిస్తూ ఓటు వేయడానికి ఈ లింక్ ద్వారా అవకాశం కల్పించారన్నారు. ప్రజా భాగస్వామ్యాన్ని పెంచేందుకు దీనిపై ప్రచారం చేపట్టామన్నారు. ప్రపంచ పర్యాటకాన్ని మనదేశంలో పెంపొందించే దిశగా చర్యలు చేపట్టేందుకు ప్రజలు తమ అభిప్రాయాన్ని ఓటు ద్వారా తెలియ జేయాలని కలెక్టర్ కోరారు.

రుచిగా..శుచిగా..

స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులకు 8,9 తేదీల్లో శిక్షణ

భీమవరం టౌన్, ఆగస్టు 6 : సాయంత్రమైతే పట్టణాల్లో స్ట్రీట్ ఫుండ్ సెంటర్లు కిటకిటలాడుతూ ఉంటాయి. పేద ధనిక భేదం లేకుండా అంతా అక్కడకు చేరి తమకిష్టమైనవి లాగించేస్తుంటారు. అయితే చాలామంది అవి ఎంతవరకు సురక్షితమైనవి అనేది పెద్దగా పట్టించుకోరు. వీధి వ్యాపారులు అందించే ఆహారంపై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు ఎన్ఎఎస్‌వీఐ సంస్థ ఆహార భద్రతశాఖ, మెప్మా ఆధ్వర్యంలో 8,9 తేదీల్లో భీమవరంలో శిక్షణ ఇవ్వనున్నారు. నేషనల్ అసోసియేషన్ స్ట్రీట్ వెండర్స్ ఇండియా అనే స్వచ్ఛంద సంస్థ ఈ శిక్షణా కార్యక్రమం చేపట్టింది. ఈ ఏడాది కాకినాడ, రాజమండ్రి, అనకాపల్లి కార్పొరేషన్లలో వీధి వ్యాపారులకు శిక్షణ ఇచ్చారు. మునిసిపాల్టీకి సంబంధించి భీమవరాన్ని ఎంపిక చేశారు. వీధి ఆహార పదార్థాలు విక్రయించేవారికి అవగాహన కల్పిస్తారు. అమ్మకాలు పరిశుభ్రంగా ఉంచటం ఎలా ? వండేందుకు సురక్షిత నీటిని ఉపయోగించడం, మాంసాహార, శాఖాహార పదార్థాలను వేర్వేరుగా ఉంచడం, శుభ్రమైన యూనిఫాం ధరించడం, ఆహారాన్ని తాకేముందు చేతులను శుభ్రం చేసుకోవడం తదితర 12 అంశాలపై శిక్షణ ఇస్తారు. వీధి వ్యాపారులు కూడా ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా లైసెన్స్ కలిగి ఉండాలి. శిక్షణ తీసుకునే వ్యాపారులకు ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచితంగా సర్టిఫికెట్‌ను అందిస్తారు. ఈ కార్యక్రమాన్ని స్పాన్సర్ చేస్తున్న నెస్లే కంపెనీ శిక్షణ పొందిన వీధి వ్యాపారులకు ఆప్రాన్, గ్లౌజులు, టోపీ, తదితర వస్తువులను అందిస్తుంది. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్నారు. శిక్షణ సమయంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల ద్వారా శిక్షణ ఇస్తారు. కల్తీ వస్తువులను ఎలా గుర్తించాలి ? వినియోగదారులకు రుచికరమైన, శుభ్రమైన ఆహర పదార్థాలు ఎలా అందించాలి ? వ్యాపారం చేసే ప్రాంతం ఎలా శుభ్రంగా ఉంచాలి అనేదానిపై అవగాహన కల్పిస్తారు. రోజుకు 125 మందికి శిక్షణ ఇచ్చేలా ఏర్పాటు చేసుకుంటున్నారు. మునిసిపాలిటీల సహకారం తీసుకుని ఈ శిక్షణ నిర్వహిస్తారు.

చిట్టీల పేరుతో మోసం

రూ.4 కోట్లకు టోకరా

7

15 నుంచి క్యాన్సర్‌పై సర్వే

టిడ్కో ఇళ్ల సముదాయంలో గ్యాస్ ప్రమాదం

బాలింత మృతి



పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్

PARAS

నమోదిత మరియు కార్పొరేట్ కార్యాలయం : డి.నం.1-55, రాజప్రసాదము, 4వ అంతస్తు, వింగ్-1, మజీద్ బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-84. CIN: U67120TG2007PLCO53327, టెలిఫోన్ : 040-41413333, ఇమెయిల్: co@paras.org.in, వెబ్: www.paras.org.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన

మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS)- అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకొనబడినట్టి సెక్యూర్డ్ క్రెడిటార్ కు తనఖా పెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ అనగా మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS)- వారు తదుపరి వడ్డీ మరియు వ్యయాలతో రాబట్టుకొనుటకు 30.06.2024న **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది మరియు ఏది అక్కడ ఉంటే అదే"** ప్రాతిపదికన విక్రయించబడతాయని ఇందుమూలాగా ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు తనఖాదారులు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

క్ర.సం.	ఖాతా	30.06.2024 నాటికి మొత్తం (రూ.లలో) బకాయి
1.	బి.హెచ్. ఆంజనేయ రాజు	రూ. 2,13,39,175/-
2.	శ్రీ కనుమూరి కాశీ రాజు	రూ. 2,13,46,315/-
3.	శ్రీ ఓలేటి వెంకట శ్రీనివాస కుమార్	రూ. 2,13,63,885/-
4.	శ్రీ వి.వి.వి. సత్యనారాయణ	రూ. 2,18,40,895/-
5.	శ్రీ దండు సుబ్బరాజు	రూ. 4,61,65,243/-
6.	శ్రీ బోనం వెంకటేశ్వరరావు	రూ. 4,85,90,514/-
7.	శ్రీ బోనం శ్రీనివాసరావు	రూ. 4,61,87,573/-
8.	శ్రీ నేరెళ్ళ వెంకట రామమోహనరావు (గ్రీన్ కార్డ్)	రూ. 4,09,02,382/-
9.	శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్ (గ్రీన్ కార్డ్)	రూ. 4,09,43,061/-
10.	శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత (గ్రీన్ కార్డ్)	రూ. 4,09,15,513/-
11.	శ్రీ కనుమూరి కాశీ రాజు (గ్రీన్ కార్డ్)	రూ. 1,78,25,267/-
12.	శ్రీ ఓలేటి వెంకట సుబ్రమణ్యం	రూ. 10,31,24,528/-
13.	శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత	రూ. 10,33,93,623/-
14.	శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్	రూ. 10,33,49,665/-
15.	శ్రీ నేరెళ్ళ వెంకట రామమోహన్‌రావు	రూ. 10,33,12,256/-
	మొత్తం	రూ. 78,05,99,895/-

షెడ్యూలు ఆస్తుల అమ్మకం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.comలో ఆన్‌లైన్ వేలం అమ్మకం ద్వారా షెడ్యూల్ ఆస్తుల ఇ-వేలం అమ్మకం అధీకృత అధికారి ద్వారా జారీ చేయబడుతుంది. బిడ్ ఫారం దాఖలుకు చివరి తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెరుగుదల మొత్తం ఇ-వేలం సమయం, ఇ-వేలం తేదీ వివరాలు దిగువ తెలియజేయబడినవి:

ఇ-వేలం తేదీ: 10/09/2024 తనిఖీ తేదీ మరియు సమయం: 26/08/2024 ఉ.10.00 నుండి సా.05.00 గం., బిడ్ దాఖలుకు చివరి తేదీ: 09/09/2024న సా.05.00, కనీస బిడ్ ఇంక్రిమెంట్స్ రూ.1,00,000/- ఇ-వేలం సమయం: ఐటం నం.1: ఉ.11.00 గం. నుండి మ.12.00 గం. ఐటం నం.2: మ.12.30 గం. నుండి మ.01.30 గం. ఐటం నం.3: మ.02.00 గం. నుండి మ.03.00 గం. ఐటం నం.4 (లాట్): మ.03.30 గం. నుండి సా.04.30 గం. ఐటం నం.5 (లాట్): సా. 05.00 గం. నుండి సా.06.00 గం.	ఇ-వేలం తేదీ: 11/09/2024 తనిఖీ తేదీ మరియు సమయం: 26/08/2024 ఉ.10.00 నుండి సా.05.00 గం., బిడ్ దాఖలుకు చివరి తేదీ: 09/09/2024న సా.05.00, కనీస బిడ్ ఇంక్రిమెంట్స్ రూ.1,00,000/- ఇ-వేలం సమయం: ఐటం నం.6: ఉ.11.00 గం. నుండి మ.12.00 గం. ఐటం నం.7: మ.12.30 గం. నుండి మ.01.30 గం. ఐటం నం.8: మ.02.00 గం. నుండి మ.03.00 గం. ఐటం నం.9: మ.03.30 గం. నుండి సా.04.30 గం. ఐటం నం.10 (లాట్): సా.05.00 గం. నుండి సా.06.00 గం.

ఒకవేళ వేలం ముగింపు సమయంలో బిడ్ వేస్తే, ఇ-వేలం సమయం ప్రతీదానికి 5 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్‌తో ముగింపు సమయం ప్రతీదానికి 5 నిమిషాలు పొడిగించబడుతుంది.

సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauction.com ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం"లో పాల్గొనవలసిందిగా బహిరంగంగా కోరడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరాలు: **మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి: (1) శ్రీ ధరణికృష్ణ నం.9948182222, ఇమెయిల్ ఐడి: (1) dharani.p@c1india.com & (2) andhra@c1india.com**

కాగోరు పాల్గొనుదారులు/బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.bankeauction.com మరియు www.paras.org.in/tenders దర్శించగలరు మరియు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, సహాయం, విధానం, ఇ-వేలం గురించి ఆన్‌లైన్ శిక్షణ కొరకు వారి బిడ్ ఫారాలు దాఖలు చేయుటకు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించగలరు. కాగోరు పాల్గొనుదారులు దిగువ తెలిపిన సెక్యూర్డ్ క్రెడిటార్ ఇ-వేలం కలెక్షన్ అకౌంట్‌కు RTGS/NEFT/Fund Transfer ద్వారా బయానాను దాఖలు చేయవలెను.

ఖాతా నం.	100631100000229
సెక్యూర్డ్ క్రెడిటార్	మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
బ్యాంక్	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శాఖ	మిడ్ కార్పొరేట్ శాఖ - పంజాగుట్ట హైదరాబాద్
ఐఎఫ్ఎస్‌సి కోడ్	UBIN0577901

కాగోరు బిడ్డర్లు అవసరమైన వివరాలు అనగా బయానా డిపాజిట్ రుజువు, పాన్ కార్డ్, ఆధార్, చిరునామా మరియు ఐడి రుజువు వంటి వాటితో పైన తెలిపిన ఇ-వేలం పట్టికలో తెలిపిన చివరి తేదీలోగా ఆన్‌లైన్‌లో బిడ్ ఫారాలను దాఖలు చేయాలని సూచించడమైనది. కాగోరు బిడ్డర్లు రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా పైన తెలిపిన డాక్యుమెంట్ల కాపీలతో సెల్ఫ్ అటెస్టెడ్ కాపీలతోపాటు తగువిధంగా _ చేసిన బిడ్ ఫారం హార్డ్ కాపీని దిగువ చిరునామా: అధీకృత అధికారి, మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS), డోర్ నం.1-55, 4వ అంతస్తు, రాజప్రసాదము, మసీద్‌బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్- 500084 వారికి పంపవలెను. (తపాలా జాప్యాలు అనుమతించబడవు).

కాగోరు బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనే ముందు సంబంధిత SRO వద్ద వారి రిజిస్ట్రబిలిటీ మరియు ఆస్తి వివరాల గురించి తమకు తాము సంతృప్తి చెంది, ఆస్తులను దర్శించవలసిందిగా కూడా సూచించబడుతున్నారు.

కాగోరు పాల్గొనుదారులు ఇ-వేలం అమ్మకం టైటిల్ ఆస్తికి సంబంధించి తమకు తాము సంతృప్తి చెందవలసిందిగా మరియు తగు శ్రద్ధ వహించాల్సిందిగా ఇటీవలి తాకట్టు రుణభారాలు మరియు టైటిల్ డీడ్స్ కాపీలు చూడవలసిందిగా, షెడ్యూలు ఆస్తిని తనిఖీ చేయవలసిందిగా సవివరమైన విచారణలు, నియమనిబంధనలు, మార్గదర్శకాలు కొరకు సీనియర్ మేనేజర్ (మొబైల్ నం.7032806200, ఇ-మెయిల్ ఐడి: yaseer@paras.org.in వారిని సంప్రదించాల్సిందిగా సూచించబడుచున్నారు.

స్థిరాస్తుల వివరణ

ఐటెం నం. 1	**రిజర్వు ధర : రూ 1,25,00,000/-**	**బయానా: రూ. 12,50,000/-**
శ్రీ వంకదారు సూర్యనారాయణకు చెందిన పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు మండలం, ఆకివీడు గ్రామం, డి.నం. 20-91/46 సమీపాన, ఆర్.ఎస్ నం. 307/1 వద్ద గల **399.70 చ.గ.ల విస్తీర్ణ** ఖాళీ భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు** : పి. రంగారెడ్డికి చెందిన స్థలం, **దక్షిణం** : 20 అడుగుల వెడల్పు ఉమ్మడి దారి, **పశ్చిమం**: వి.సూర్యనారాయణ స్థలం, 399.70 చ.గ.లు, **ఉత్తరం**: ఎస్.కె. సిరాజుద్దీన్ స్థలం మరియు కాంపౌండ్ వాల్ & ఇతరుల స్థలం.		
ఐటెం నం. 2	**రిజర్వు ధర : రూ 1,25,00,000/-**	**బయానా: రూ. 12,50,000/-**
శ్రీ వంకదారు సూర్యనారాయణకు చెందిన పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు మండలం, ఆకివీడు గ్రామం, డి.నం. 20-91/46 సమీపాన, ఆర్.ఎస్ నం. 307/1 వద్ద గల **399.70 చ.గ.ల విస్తీర్ణ** ఖాళీ భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు** :వి.సూర్యనారాయణ స్థలం 399.70 చ.గ.లు, **దక్షిణం** : 20 అడుగుల వెడల్పు ఉమ్మడి దారి, **పశ్చిమం**: కె.నాగమురళీధర్ మరియు టి. నాగబాబు యొక్క భూమి, **ఉత్తరం**: ఎస్.కె. సిరాజుద్దీన్ కాంపౌండ్ వాల్.		
ఐటెం నం. 3	**రిజర్వు ధర : రూ 5,50,00,000/-**	**బయానా: రూ. 55,00,000/-**
మెసర్స్ కాశీనాథ్ ఆగ్రోటెక్ ప్రై.లిమిటెడ్ పేరున గల **1034 చ.గ.లు** లేదా 864.58 చ.మీ.లు, లేదా 21.30 సెంట్లు **విస్తీర్ణంతో** పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మునిసిపాలిటీ, కొత్త వార్డు నం. 21, పాత వార్డు నం. 5, ఆర్ఎస్ నం. 398 వద్ద గల ఖాళీ భూమి స్థలం యావత్తు. **సరిహద్దులు: తూర్పు** : రాజా వీధి, **దక్షిణం** : 20-00 వెడల్పు ఉమ్మడి దోవ, **పశ్చిమం**: స్వర్ణ కాంప్లెక్స్‌కు చెందిన స్థలం, **ఉత్తరం**: గ్రామకంఠం అమ్మవారి స్థలం.		
ఐటెం నం. 4 (ఎ నుండి ఎన్ వరకు ఒక లాట్)	**రిజర్వు ధర : రూ 8,91,00,000 /-**	**బయానా: రూ. 89,10,000/-**
ఎ) శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్ పేరున గల పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, యనమదుర్రు గ్రామం, డి.నం.లు 1-115 సమీపాన ఆర్ ఎస్.నం. 114/2ఎ, 114/2బి, 117/1బి2, 117/1బి1 వద్ద గల **1936 చ.గ.లు విస్తీర్ణం (వ్యవసాయేతర)** నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు** : 40-00 వెడల్పు రోడ్, **దక్షిణం** : శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్‌కు చెందిన స్థలం, **పశ్చిమం**: ఇరిగేషన్ బోదీ, **ఉత్తరం**: శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్‌కు చెందిన స్థలం.		
బి) శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్ పేరున గల భీమవరం, యనమదుర్రు గ్రామం, డి.నం.లు 1-115 సమీపాన ఆర్ ఎస్.నం. 114/2ఎ, 114/2బి, 117/1బి2, 117/1బి1 వద్ద గల **1936 చ.గ.లు విస్తీర్ణం (వ్యవసాయేతర)** నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు** : 40-00 వెడల్పు రోడ్, **దక్షిణం** : శ్రీ ఎన్.హెచ్. నాగకుమార్ స్థలం, **పశ్చిమం**: ఇరిగేషన్ బోదీ, **ఉత్తరం**: శ్రీ ఎన్.హెచ్. నాగకుమార్ స్థలం.		
సి) శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్ పేరున గల పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, యనమదుర్రు గ్రామం, డి.నం.లు 1-115 సమీపాన ఆర్ ఎస్.నం. 114/2ఎ, 114/2బి, 117/1బి2, 117/1బి1 వద్ద గల **2274.8 చ.గ.లు విస్తీర్ణం (వ్యవసాయేతర)** నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు** : 40-00 అడుగుల వెడల్పు రోడ్, **దక్షిణం** : శ్రీ ఎన్.హెచ్. నాగకుమార్ స్థలం, **పశ్చిమం**: ఇరిగేషన్ బోదీ, **ఉత్తరం**:ఇన్నమూరి ప్రవీన్ మరియు ఇతరుల స్థలం.		
డి) శ్రీ వేములపల్లి వీర వెంకట సత్యనారాయణ పేరున గల భీమవరం, యనమదుర్రు గ్రామం, డి.నం.లు 1-115 సమీపాన ఆర్ ఎస్.నం. 114/2ఎ, 114/2బి, 117/1బి2, 117/1బి1 వద్ద గల **1936 చ.గ.లు విస్తీర్ణం (వ్యవసాయేతర)** నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు** : 40-00 వెడల్పు రోడ్, **దక్షిణం** : వివివి సత్యనారాయణ స్థలం, **పశ్చిమం**: ఇరిగేషన్ బోదీ, **ఉత్తరం**:ఎన్.హెచ్.నాగకుమార్ స్థలం.		
ఇ) శ్రీ వేములపల్లి వీర వెంకట సత్యనారాయణ పేరున గల భీమవరం, యనమదుర్రు గ్రామం, డి.నం.లు 1-115 సమీపాన ఆర్ ఎస్.నం. 114/2ఎ, 114/2బి, 117/1బి2, 117/1బి1 వద్ద గల **1936 చ.గ.లు విస్తీర్ణం (వ్యవసాయేతర)** నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు** : 40-00 వెడల్పు రోడ్, **దక్షిణం** : కె.కసిరాజు స్థలం, **పశ్చిమం**: ఇరిగేషన్ బోదీ, **ఉత్తరం**:వి.వి.వి సత్యనారాయణ స్థలం		
ఎఫ్) శ్రీ కె.కసిరాజు పేరున గల భీమవరం, యనమదుర్రు గ్రామం, డి.నం.లు 1-115 సమీపాన ఆర్ ఎస్.నం. 114/2బి, 114/2ఎ, 117/1బి1, 117/1బి2 వద్ద గల **1936.00 చ.గ.లు** విస్తీర్ణం **(వ్యవసాయేతర)** నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు** : 40-00 వెడల్పు రోడ్, **దక్షిణం** : కె.కసిరాజు స్థలం, **పశ్చిమం**: ఇరిగేషన్ బోదీ, **ఉత్తరం**:వి.వి.వి సత్యనారాయణ స్థలం.		
జి) శ్రీ కె.కసిరాజు యొక్క ఎ.0-40 సెంట్లు లేదా 1936 చ.గ.లు ఆస్తి విస్తీర్ణంతో పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, ఎనమదూరు గ్రామం వద్ద గల ఆర్ ఎస్.నం. 114/2ఎ, 114/2బి, 117/1బి2, 117/1బి1 వద్ద గల నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు** : 40-00 వెడల్పు రోడ్, **దక్షిణం** : బోదీ, **పశ్చిమం**: ఇరిగేషన్ బోదీ, **ఉత్తరం**: కనుమూరి కసిరాజు స్థలం.		
హెచ్) శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్ యొక్క ఎ.0.40 సెంట్లు లేదా 1936 చ.గ.ల ఆస్తి విస్తీర్ణంతో పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, యనమదుర్రు గ్రామం, ఆర్ ఎస్.నం. 114/2ఎ, 114/2బి, 117/1బి2, 117/1బి1 వద్ద గల ఖాళీ భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు** : 40-00 వెడల్పు రోడ్, **దక్షిణం** :వి.వి.వి సత్యనారాయణ స్థలం, **పశ్చిమం**: ఇరిగేషన్ బోదీ, **ఉత్తరం**: ఎన్.హెచ్.నాగకుమార్ స్థలం.		
ఐ) శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత పేరున గల భీమవరం, యనమదుర్రు గ్రామం, డి.నం. 1-115 సమీపాన, ఆర్ ఎస్.నం. 113/2బి, వద్ద గల 2032.80 చ.గ.లు. విస్తీర్ణం **(వ్యవసాయేతర)** నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు** : భీమవరం నుండి గొల్లవాని తిప్ప రోడ్, **దక్షిణం**: ఎన్‌విఆర్. సుజాత స్థలం, **పశ్చిమం**: ఇరిగేషన్ బోదీ, **ఉత్తరం**: రోడ్.		
జె) శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత పేరున గల భీమవరం, యనమదుర్రు గ్రామం, డి.నం. 1-115 సమీపాన, ఆర్ ఎస్.నం. 127/1, 127/4 వద్ద గల 1355.20 చ.గ.లు. విస్తీర్ణం **(వ్యవసాయేతర)** నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు** : భీమవరం నుండి గొల్లవాని తిప్ప రోడ్, **దక్షిణం**: సంజన ఎంటర్‌ప్రైజెస్ స్థలం. గొట్టుముక్కల అప్పలరాజు భూమి, **పశ్చిమం**: ఇరిగేషన్ బోదీ, **ఉత్తరం**: ఎన్.వి.ఆర్. సుజాత స్థలం.		
కె) శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత పేరున గల భీమవరం, యనమదుర్రు గ్రామం, డి.నం. 1-115 సమీపాన, ఆర్ ఎస్.నం. 114/2బి, 114/2ఎ, 117/1బి1 & 117/1బి2 వద్ద గల 1936.00 చ.గ.లు. విస్తీర్ణం (వ్యవసాయేతర) నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు : ఇరిగేషన్ బోదీ, దక్షిణం: ఎన్.హేమంత్ నాగ కుమార్ స్థలం, పశ్చిమం: రోడ్, ఉత్తరం: ఇన్నమూరి ప్రవీణ్ వగైరాల స్థలం.		
ఎల్) శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్ యొక్క ఎ.0.40 సెంట్లు లేదా 1936 చ.గ.ల ఆస్తి విస్తీర్ణంతో ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, యనమదుర్రు గ్రామం వద్ద గల ఆర్ ఎస్.నం. 114/2ఎ, 114/2బి, 117/1బి2, 117/1బి1 వద్ద గల ఖాళీ భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు** : ఇరిగేషన్ బోదీ, **దక్షిణం**:ఇరిగేషన్ బోదీ, **పశ్చిమం**: రోడ్, **ఉత్తరం**: ఎన్.వి. రుక్మిణి సుజాత స్థలం.		
ఎమ్) శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత యొక్క ఎ. 0-39 సెంట్లు లేదా 1887.6 చ.గ.ల ఆస్తి విస్తీర్ణంతో పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, యనమదుర్రు గ్రామం వద్ద గల ఆర్ ఎస్.నం. 127/1, 127/4 నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు** : భీమవరం నుండి గొల్లవాని తిప్ప రోడ్, **దక్షిణం**: ఎన్.వి.ఆర్. సుజాత స్థలం, **పశ్చిమం**: ఇరిగేషన్ బోదీ, **ఉత్తరం**: ఎన్.వి.ఆర్. సుజాత స్థలం.		
ఎన్) శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత యొక్క ఎ. 0-42 సెంట్లు లేదా 2032.8 చ.గ.ల ఆస్తి విస్తీర్ణంతో ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, యనమదుర్రు గ్రామం వద్ద గల ఆర్ ఎస్.నం. 113/2బి నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు** : భీమవరం నుండి గొల్లవాని తిప్ప రోడ్, **దక్షిణం**: ఎన్.వి.ఆర్. సుజాత స్థలం, **పశ్చిమం**: ఇరిగేషన్ బోదీ, **ఉత్తరం**: ఎన్.వి.ఆర్. సుజాత స్థలం.		
ఐటెం నం. 5 (ఏ నుండి డి వరకు ఒక లాట్)	**రిజర్వు ధర : రూ 2,40,00,000/-**	**బయానా: రూ. 24,00,000/-**
ఎ) శ్రీ నేరెళ్ళ వెంకట రామ మోహన్ రావు పేరున కలిగిన భీమవరం ఎస్ఆర్‌వో పరిధులలోని మరియు పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం మునిసిపల్ ఏరియా వద్ద గల డోర్ నం. 2-1-50/9 (ఎఫ్-401) కలిగిన స్థలం సదరు దక్షిణం వైపు 562.03 చ.గజాలలోని మెసర్స్ ఎస్.వి.ఆర్ కన్‌స్ట్రక్షన్స్ ద్వారా నిర్మించబడిన అపార్ట్‌మెంట్‌లో 1143.5 చ.అ.లు ప్లింత్ ఏరియాతో **ఎస్.వి.ఆర్ టవర్స్‌లో** ఆర్ఎస్ నం. 110/21లో ఎ.0-66 సెంట్ల మొత్తంలో దక్షిణం వైపు 0-24 సెంట్లలో పశ్చిమం వైపు ఎ.0-12 1/2 సెంట్లలో దక్షిణం వైపు 584.86 చ.గజాలు మొత్తంలో 562.03 చ.గజాలలో 25 చ.గజాలు అవిభాజ్య వాటా విస్తీర్ణంతోపాటు 3వ అంతస్తులోని రెండు బెడ్ రూమ్స్ ఫ్లాట్. ఫ్లాట్ నం. 401 యావత్తు. **సరిహద్దులు: తూర్పు**: కామన్ కారిడార్, **దక్షిణం**: జె.పి.రోడ్, **పశ్చిమం**: పెన్మెత్స అనంతరాజు స్థలం మరియు ప్రహరీ గోడ, **ఉత్తరం**: ఫ్లాట్ నం. 402.		
బి) శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత పేరున కలిగిన భీమవరం ఎస్ఆర్‌వో పరిధులలోని మరియు పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం మునిసిపల్ ఏరియా వద్ద గల డోర్ నం. 2-1-50/9 (ఎఫ్-402) కలిగిన స్థలం సదరు దక్షిణం వైపు 562.03 చ.గజాలలో, 1143.5 చ.అ.లు ప్లింత్ ఏరియాతో **ఎస్.వి.ఆర్ టవర్స్‌లో** ఆర్ఎస్ నం. 110/21లో ఎ.0-66సెంట్ల మొత్తంలో దక్షిణం వైపు 0-24 సెంట్లలో పశ్చిమం వైపు ఎ.0-12 1/2 సెంట్లలో దక్షిణం వైపు 584.86 చ.గజాలు మొత్తంలో 562.03 చ.గజాలలో 25 చ.గజాలు అవిభాజ్య వాటా విస్తీర్ణంతోపాటు 3వ అంతస్తులోని రెండు బెడ్ రూమ్స్ ఫ్లాట్. ఫ్లాట్.నం. 402 యావత్తు. **సరిహద్దులు: తూర్పు**:కామన్ కారిడార్, **దక్షిణం**: ఫ్లాట్ నం. 401, **పశ్చిమం**: పెన్మెత్స అనంత రాజు స్థలం మరియు ప్రహరీగోడ, **ఉత్తరం**: 3వ అంతస్తులో ఫ్లాట్ నం. 403, కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్		
సి) శ్రీ నేరెళ్ళ వెంకట రామ మోహన్ రావు పేరున కలిగిన భీమవరం ఎస్ఆర్‌వో పరిధులలోని మరియు పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం మునిసిపల్ ఏరియా వద్ద గల డోర్ నం. 2-1-50/9 (ఎఫ్-403) కలిగిన స్థలం సదరు దక్షిణం వైపు 562.03 చ.గజాలలోని మెసర్స్ ఎస్వీఆర్ కన్‌స్ట్రక్షన్స్ ద్వారా నిర్మించబడిన అపార్ట్‌మెంట్‌లో 930 చ.అ.లు ప్లింత్ ఏరియాతో **ఎస్.వి.ఆర్ టవర్స్‌లో** ఆర్ఎస్ నం. 110/21లో ఎ.0-66 సెంట్ల మొత్తంలో దక్షిణం వైపు 0-24 సెంట్లలో పశ్చిమం వైపు ఎ.0-12 1/2 సెంట్లలో దక్షిణం వైపు 584.86 చ.గజాలు మొత్తంలో 562.03 చ.గజాలలో 20 చ.గ.లు అవిభాజ్య వాటా విస్తీర్ణంతోపాటు 3వ అంతస్తులోని రెండు బెడ్ రూమ్స్ ఫ్లాట్. ఫ్లాట్ నం. 403 యావత్తు. **సరిహద్దులు: తూర్పు**: కామన్ కారిడార్, **దక్షిణం**: ఫ్లాట్ నం. 402, కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్ ఏరియా, **పశ్చిమం**: పెన్మెత్స అనంతరాజు స్థలం మరియు ప్రహరీగోడ, **ఉత్తరం**: ఫ్లాట్ నం. 404.		
డి) శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత పేరున కలిగిన భీమవరం ఎస్ఆర్‌వో పరిధులలోని మరియు పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం మునిసిపల్ ఏరియా వద్ద గల డోర్ నం. 2-1-50/9 (ఎఫ్-404) కలిగిన స్థలం సదరు దక్షిణం వైపు 562.03 చ.గజాలలో మెసర్స్ ఎస్వీఆర్ కన్‌స్ట్రక్షన్స్ ద్వారా నిర్మించబడినట్టి 930 చ.అ.లు ప్లింత్ ఏరియాతో **ఎస్.వి.ఆర్ టవర్స్‌లో** ఆర్ఎస్ నం. 110/21లో ఎ.0-66 సెంట్ల మొత్తంలో దక్షిణం వైపు 0-24 సెంట్లలో పశ్చిమం వైపు ఎ.0-12 1/2 సెంట్లలో దక్షిణం వైపు 584.86 చ.గజాలు మొత్తంలో 562.03 చ.గజాలలో 20 చ.గజాలు అవిభాజ్య వాటా విస్తీర్ణంతోపాటు 3వ అంతస్తులోని రెండు బెడ్ రూమ్స్ ఫ్లాట్. ఫ్లాట్ నం. 404 యావత్తు. **సరిహద్దులు: తూర్పు**:కామన్ కారిడార్, **దక్షిణం**: ఫ్లాట్ నం. 403, **పశ్చిమం**: పెన్మెత్స అనంత రాజు స్థలం మరియు ప్రహరీగోడ, **ఉత్తరం**: కుచంపూడి అప్పల నరసమ్మ ప్రహరీ గోడ.		
ఐటెం నం. 6	**రిజర్వు ధర : రూ 1,50,00,000/-**	**బయానా: రూ. 15,00,000/-**
శ్రీ కొత్త సుబ్బారావు పేరున కలిగిన 852.83 చ.గ.ల విస్తీర్ణం భీమవరం, రెడ్డి కాలనీ, సెయింట్ ఆన్స్ స్కూల్ ఎదురుగా (పాత మాంటిస్సోరీ స్కూల్) ఎదురుగా, ఆర్ఎస్ నం. 473 వద్ద గల నివాసిత ఖాళీ భూమి (వ్యవసాయేతర) **సరిహద్దులు: తూర్పు** : ఎమ్. వెంకట్రామయ్య భూమి : 86-00 అడుగులు, **పశ్చిమం**: ఉమ్మడి లేన్: 86 అడుగులు, **దక్షిణం**: కె. శ్రీనివాస్ యొక్క ఫ్లాట్ నం. 38లో స్థలం:95.00 అడుగులు, **ఉత్తరం**: కె.టి.ఐ. అంజని దేవి యొక్క ఫ్లాట్ నం. 40 లో స్థలం: 84.00 అడుగులు		
ఐటెం నం. 7	**రిజర్వు ధర : రూ 90,00,000/-**	**బయానా: రూ. 9,00,000/-**
శ్రీ బోనం వెంకటేశ్వరరావు పేరున కలిగిన ఆంధ్రప్రదేశ్ - 534447, ప.గో.జిల్లా, జంగారెడ్డి గూడెం, ఆర్.ఎస్.నం. 10/1, వేగవరం వద్ద గల నివాసిత ఖాళీ ప్లాట్ల నం.లు 52 (99 చ.గ.లు), 53 (174 చ.గ.లు), 54 (167 చ.గ.లు), 55 (162 చ.గ.లు), 56 (157 చ.గ.లు), 57 (360 చ.గ.లు), 58 (369 చ.గ.లు), 59 (200 చ.గ.లు), 60 (200 చ.గ.లు), 61 (200 చ.గ.లు), 62 (200 చ.గ.లు), 63 (200 చ.గ.లు), 64 (100 చ.గ.లు), 73 (200 చ.గ.లు), 74 (200 చ.గ.లు), 75 (200 చ.గ.లు), 76 (200 చ.గ.లు), 77 (369 చ.గ.లు), 78 (369చ.గ.లు), 79 (200 చ.గ.లు), 80 (200 చ.గ.లు), 81 (200 చ.గ.లు), 82 (200 చ.గ.లు), 83 (200 చ.గ.లు), **(మొత్తం విస్తీర్ణం: 5126 చ.గ.లు)**		
ఐటెం నం. 8	**రిజర్వు ధర : రూ 90,00,000/-**	**బయానా: రూ. 9,00,000/-**
శ్రీ బోనం శ్రీనివాసరావు పేరున కలిగిన పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డి గూడెం మండలం, వేగవరం గ్రామం, ఆర్.ఎస్.నం. 10/1లో ఖాళీ ప్లాట్ నం.లు 17 (211 చ.గ.లు), 18 (267 చ.గ.లు), 21 (262 చ.గ.లు), 22 (271 చ.గ.లు), 29 (271 చ.గ.లు), 30 (212 చ.గ.లు), 31 (313 చ.గ.లు), 32 (534 చ.గ.లు), 36 (314 చ.గ.లు), 37 (264 చ.గ.లు), 38 (237 చ.గ.లు), 39 (355 చ.గ.లు), 40 (419 చ.గ.లు), 41 (323 చ.గ.లు), 42 (204 చ.గ.లు), 43 (200 చ.గ.లు), 44 (200 చ.గ.లు), 45 (200 చ.గ.లు) **(మొత్తం విస్తీర్ణం: 5057 చ.గ.లు)**		
ఐటెం నం. 9	**రిజర్వు ధర : రూ 90,00,000/-**	**బయానా: రూ. 9,00,000/-**
ఎ) శ్రీ దండు సుబ్బరాజు పేరున కలిగిన ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డి గూడెం మండలం, వేగవరం గ్రామం యొక్క ఆర్.ఎస్.నం. 10/1 వద్ద ఖాళీ స్థలాల ప్లాట్ నం.లు. 46 (204) చ.గ.లు, 47 (246 చ.గ.లు), 84 (202 చ.గ.లు), 87 (200 చ.గ.లు), 88 (200 చ.గ.లు), 89 (200 చ.గ.లు), 90 (200 చ.గ.లు), 91 (369 చ.గ.లు), 92 (257 చ.గ.లు), 93 (257 చ.గ.లు), 94 (306 చ.గ.లు), 95 (371 చ.గ.లు), 96 (334 చ.గ.లు), 97 (301 చ.గ.లు), 98 (271 చ.గ.లు),99 (231 చ.గ.లు), 100 (195 చ.గ.లు), 101 (175 చ.గ.లు), 102 (227 చ.గ.లు), 64 (100 చ.గ.లు) మరియు 65(200 చ.గ.లు) **(మొత్తం విస్తీర్ణం: 5046 చ.గ.లు)**		
ఐటెం నం. 10 (ఎ&బి కొరకు ఒక లాట్)	**రిజర్వు ధర : రూ 2,25,00,000/-**	**బయానా: రూ. 22,50,000/-**
ఎ) శ్రీ ఓలేటి వెంకట సుబ్రమణ్యం పేరున కలిగిన **6437.20 చ.గ.ల** కృష్ణా జిల్లా, కైకలూరు మండలం, **రామవరం గ్రామం** వద్ద గల పాత ఆర్ ఎస్. నం. 28/1ఎ, మరియు ప్రస్తుత ఆర్.ఎస్.నం. 28/1బిలో ఎ.2-48 1/2 సెంట్లలో జరాయితీ భూమి యొక్క ఎ.1-90 సెంట్ల విస్తీర్ణం. **సరిహద్దులు: తూర్పు**:ఇరిగేషన్ కెనాల్ మరియు పుంత, **దక్షిణం**: దరఖాస్తుదారు/హక్కుదారుకు విక్రయించిన భూమి, **పశ్చిమం**: యలమంచిలి వెంకటేశ్వర ప్రసాద్ మరియు ఇతరుల భూమి, **ఉత్తరం**: శీతనపల్లి ఇరిగేషన్ కెనాల్.		
బి) శ్రీ ఓలేటి వెంకట సుబ్రమణ్యం పేరున కలిగిన **2761.20 చ.గ.ల** కృష్ణా జిల్లా, కైకలూరు మండలం, **రామవరం గ్రామం** వద్ద గల ఆర్ ఎస్. నం. 28/2 లో ఎ.023 సెంట్లు & ఆర్.ఎస్.నం. 28/1బిలో ఎ.0-58 1/2 సెంట్లలో వ్యవసాయేతర అవసరాలకు మార్చిన జరాయితీ భూమి యొక్క ఎ.0-81 1/2 సెంట్ల విస్తీర్ణ స్థలం. **ఏరియా స్థలం సరిహద్దులు: ఎ.0.58 1/2 సెంట్ల విస్తీర్ణం తూర్పు**:ఇరిగేషన్ కెనాల్ మరియు పుంత, **దక్షిణం**: గరికి ముక్కు పాండు భూమి, **పశ్చిమం**: సీలింగ్ భూమి, **ఉత్తరం**: ఎ.0.23 సెంట్ల విస్తీర్ణంలో దరఖాస్తు దారు ద్వారా కొనుగోలు చేసిన భూమి, **తూర్పు**:ఇరిగేషన్ కెనాల్ మరియు పుంత, **దక్షిణం**: దరఖాస్తుదారు ద్వారా కొనుగోలు చేసిన భూమి, **పశ్చిమం**: దరఖాస్తుదారు ద్వారా కొనుగోలు చేసిన భూమి, **ఉత్తరం**: దరఖాస్తుదారు ద్వారా కొనుగోలు చేసిన భూమి.		

అమ్మకం యొక్క సవివర నియమ నిబంధనల కొరకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా www.paras.org.in/tenders దర్శించగలరు.

తేదీ: 29.07.2024, ప్రదేశం : హైదరాబాద్ అధీకృత అధికారి